**గమనిక:ఫోటోలు మీ-ఇమెయిల్ ఐడిలో ఉన్నవి**

**పత్రికా ప్రకటన** **విజయవాడ, తేది: 19-9-2019.**

జిల్లాలో బోట్లు, పంట్లు మూలంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.యండి.ఇంతియాజ్ పేర్కొన్నారు.

స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయంలో గురువారం సాయంత్రం బోట్లు, పంట్లు ప్రమాదాలను నివారించి ముందు జాగ్రత్తలు చేపట్టే విషయంపై పోర్టు, ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, మత్స్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

జిల్లా స్థాయి కమిటీలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పర్యాటక, మత్స్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో కమిటీని వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో నదీపరివాహక ప్రాంతాలలో ఉన్న పంట్లు, బోట్లను గుర్తించి సంబంధిత యజమానులతో అనుమతుల కోసం ధరఖాస్తు చేయించాలని సంబంధిత తాహాశిల్దార్లను ఆదేశించారు. జిల్లాలో ఆయా ప్రాంతాలలో ఎన్ని బోట్లు, ఎన్ని పంట్లు వినియోగంలో ఉన్నది గుర్తించి వివరాలను అందజేయాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని రిజిస్ట్రర్డ్ బోటుల అనుమతులను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో వేసిన కమిటీ నివేదిక అందిన తరువాత తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ దృష్ట్యా జిల్లాలో కూడా టూరిజం శాఖ పరిధిలో వినియోగించే బోట్లు ఇతర ప్రాంతాలలో వినియోగిస్తున్న బోట్లు, పంట్లను నిలుపుదల చేయాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ పోర్టు వారి నిర్ధేశాల మేరకు బోట్లు, పంట్లు కోసం ఫిట్‌నెస్ కోసం నిర్ధేశించిన ఫారంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. నందిగామ, ఇబ్రహీంపట్నం లకు సంబంధించి విజయవాడ ఆర్డివో సంబంధిత డిఎస్పీ, టూరిజం, ఇరిగేషన్ తదితర అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. అదే విధంగా మచిలీపట్నం ఆర్డివో కూడా సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం పెద్ద పంట్లు, బోట్ల వద్ద ప్రజలకు అందుబాటులో ఎన్ని లైఫ్ జాకెట్‌లు అందుబాటులో ఉన్నాయి విఆర్వో ద్వారా తనిఖీ చేయించాలన్నారు. అదే విధంగా జిల్లాలో అవసరమైన మేర లైఫ్ జాకెట్‌ల కోసం విపత్తు నివారణ శాఖకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ముఖ్యంగా నాగాయలంక మండలంలో బోట్లు, విజయవాడలో టూరిజం బోట్లు ఎక్కువగా ఉన్నాయని, కంచికచర్లలో నాటుబోట్లు ఎక్కువగా తిరుగుతున్నాయని, జగ్గయ్యపేట, చందర్లపాడు ప్రాంతంలో పంట్లు ఎక్కువగా ఉన్నాయని వాటికి సంబంధిత యాజమాన్యాలకు వాటికి అవసరమైన ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు తీసుకోవడంలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

జాయింట్ కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో బోట్లు, పంట్లు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం లేకుండా ప్రజల ప్రాణాలకు ఎటువంటి నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఎప్పుడూ మంచిదేనని అన్నారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ తదితర శాఖలు సమన్వయం చాలా అవసరమన్నారు.

సమావేశంలో కాకినాడ పోర్టు అధికారి ధర్మశాస్త్ర, డిఆర్వో ఎ.ప్రసాద్, ఆర్డివోలు ఎం.చక్రపాణి, ఉదయభాస్కర్ పలు మండలాల తాహాశిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

.......... .......... ........ ............ ............ ................ ................. ........ ......... ...........

**డివిజినల్ పౌరసంబంధాల అధికారి, విజయవాడ వారిచే జారీచేయడమైనది.**